www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 29 అక్టోబర్ 2025

5

అన్నమయ్య

సిఇఒతో చర్చిస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

జడివాన

అల్పపీడనం నుంచి తెరిపిన పడకముందే మొంథా తుపాన్ రావడంతో కడప, అన్నమయ్య జిల్లాలను వణికించింది. మంగళవారం ఉదయం నుంచి ఆకాశానికి దారం కట్టిన చందంగా ఏకధాటిగా నాన్పుడు వర్షం కురిచింది. ఉభయ జిల్లాల వ్యాప్తంగా వాగులు, వంకలు ఉధృతంగా ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలోని వెలిగల్లు రిజర్వాయర్ నుంచి 175 క్యూసెక్కులు, గండికోట జలాశయం నుంచి 5,000 క్యూసెక్కులను విడుదల చేశారు. కడప, అన్నమయ్య జిల్లాల్లోని వరి, టమోటా, కందులు, మినుములు, మొక్కజొన్న తదితర పంటల్లోకి వర్షపునీరు గణనీయంగా చేరింది. ఫలితంగా ఉభయ జిల్లాల్లో వేలాది ఎకరాల్లో టమోటా మచ్చల బారిన పడడం, కోత దశలోని వరి, మొక్క జొన్న పంటలు నేలకొరగడం ఆందోళన కలిగిస్తోంది. రబీలో విత్తిన విత్తనం తుపాన్ ప్రభావంధాటికి మొలకెత్తని వాతావరణం కనిపిస్తోంది. ఉభయ జిల్లాల అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. వ్యవసాయదారులకు సూచనలు ఇవ్వడంతోపాటు అన్నమయ్య, కడప జిల్లా అధికార యంత్రాంగం 212 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకుంది.

- వరి, టమోటా, మినుముపై ఎఫెక్ట్
- వెలిగల్లు, గండికోట ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేత
- 212 పునరావాస కేంద్రాలు ఏర్పాటు
- అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం

రాజంపేట : పల్లంపాడు వాగు కాజ్‌వేపై ప్రవహిస్తున్న వరద నీరు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప, అన్నమయ్య జిల్లాల్లో మొంథా తుపాన్ తీవ్ర ప్రభావం చూపించింది. రెండు రోజులుగా కురుస్తున్న జడివాన కురుస్తోంది. ఫలితంగా జిల్లాలోని వాగులు, వంకలు ఉప్పొంగాయి. వెలిగల్లు, గండికోట రిజర్వాయర్లు జలకళను సంతరించుకున్నాయి. వెలిగల్లు నుంచి 175 క్యూసెక్కులు పాపాఘ్నిలోకి, గండికోట నుంచి 5,000 క్యూసెక్కులు, బుగ్గవంక నుంచి గేట్ల ద్వారా నీటిని పెన్నాలోకి విడుదల చేశారు. అన్నమయ్య జిల్లాలోని రాయచోటి, రాజంపేట, మదనపల్లి రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 30 మండలాల్లో జల్లులతో కూడిన వాన కురిసింది. రాజంపేట డివిజన్ పరిధిలోని పెనగలూరులో 26 మి.మీ, చిట్వేలిలో 16,6, లక్కిరెడ్డిపల్లిలో 15 , నందలూరు 14.8 మి.మీ అత్యధిక వర్షపాతం నమోదైంది. పెనగలూరులో అత్యధికంగా 26 మి.మీ, వర్షపాతం నమోదైంది. పోలీస్, రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తమైంది. నదులు, వాగుల, వంకల దగ్గర పోలీసులను మోహరించింది. అన్నమయ్య జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూము, టోల్‌ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేసింది. అన్నమయ్య, కడప జిల్లాలో కడప, జమ్మల మడుగు, పులివెందుల, బద్వేల్ రెవెన్యూ డివిజన్ల పరిధిలో 212 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసింది. 84 తీవ్ర ప్రభావిత గ్రామాలను గుర్తిం చింది. ఇందులోని 65,237 మందిలో 56,803 మంది ప్రభావితం కానున్నట్లు అంచనా వేసింది. వీరిలో 17,060 మందిని తరలించనున్నట్లు ప్రణాళికను సిద్ధం చేసింది.

కాశినాయనలో 58.8 మి.మీ

బద్వేల్ డివిజన్‌లో అత్యధిక వర్షపాతం నమోదైంది. కాశినాయన 58.8 మి.మీ, బి.కోడూరులో 48, గోపవరంలో 49.2, పోరుమామిళ్ల 45 , బద్వేల్‌లో 44, కలసపాడు 42, బి.మఠంలో 40.4 మి.మీ వర్షపాతం నమోదైంది. రబీ సీజన్ పంటలైన బుడ్డ శనగ, వేరుశనగ, మినుములు, పత్తి, సోయామీన్ పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందనే అంచనా వేస్తున్నారు. ఉభయ జిల్లాల్లోని రాజంపేట, రైల్వేకోడూరు, రాయచోటి, నియోజకవర్గాల్లో పండ్లతోటలతో సహా వేరుశనగ, పత్తి పంటలను పెద్దఎత్తున సాగు చేస్తున్నారు. ఖరీప్ సీజన్ నిరాశ కలిగించిన నేపథ్యంలో తాజాగా ఏర్పడిన తుపాన్ రబీ సీజన్‌కు కలిసి వచ్చే అవకాశంపై ఆశలు పెంచు కున్న నేపథ్యం నిరాశను మిగిల్చింది.

బుడ్డశనగ సాగు ప్రశ్నార్థకం!

జిల్లాలోని 26 మండలాల్లో బుడ్డశనగ సాగవుతోంది. కడప జిల్లాలో రబీ సీజన్‌లో బుడ్డ శనగ, వేరుశనగ, పత్తి, మినుము, సోయాబీన్ ప్రధాన పంటలు. గతేడాది తరహాలోనే బుడ్డశనగ 2,32,360 ఎకరాలు, మినుము 22,915 ఎకరాల్లో గణనీయంగా సాగు కానుంది. వేరుశనగ, పత్తి, సోయాబీన్ గణనీయమైన సంఖ్యలో సాగుతుండడం తెలిసిందే. ప్రతి ఏటా అక్టోబర్ ఒకటి నుంచి ఆశాజనకంగా వర్షపాతం నమోదు కావడం తెలిసిందే. రెండ్రోజుల కిందటి నుంచి బంగాళా ఖాతంలో తుపాన్ ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో ఏమేరకు ఉపకరిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

చెరువులను పరిశీలించిన కలెక్టర్

నందలూరు: తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నందలూరు కన్యక చెరువు, స్థానిక బస్టాండ్ కూడలిలోని వైయస్సార్ విగ్రహం వద్ద గల వీధులలో నిలిచిన నీరును కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ ధీరజ్ కనుబిల్లి, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, అడిషనల్ ఎస్పీ మనోజ్ కుమార్ హెగ్డేలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చెరువులు, వాగులు, కుంటలు, ఇతర నీటి నిల్వ ప్రాంతాలలో నీటి మట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కన్యక చెరువు నిండిన వెంటనే నీరు చెయ్యేరు నదిలో చేరుతుందని తెలిపారు. ప్రజలు ఈ నీటి నిల్వ ఉన్న ప్రాంతాల సమీపానికి వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామ స్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలను తక్షణమే సురక్షిత ప్రదేశాలకు తరలించి, నిర్దేశిత పునరావాస కేంద్రాలలో తగిన వసతి, ఆహార సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. వర్షాలు పూర్తిగా తగ్గేవరకు పరిస్థితిని పర్యవేక్షిస్తూ, ప్రజల భద్రతకు సంబంధించిన చర్యలను అమలు చేయాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ అమరేశ్వరి, ఎస్ఐ మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు. **రాజంపేట :** మండలం లోని పల్లంపాడు గ్రామాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్.భావన, రాజంపేట ఎఎస్‌పి మనోజ్ రామనాథ్ హెగ్డేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పల్లంపాడు గ్రామ ప్రజలు ఏరు దాటుకొని ఊరిలోకి ఎటువంటి పరిస్థితిలోనూ ప్రయాణాలు చేయకుండా చూడాలని, గ్రామం మొత్తం కుటుంబాలకు కావలసిన రేషన్ అందించడం జరుగుతుందని, గ్రామస్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎస్.డి.ఆర్.ఎఫ్ సిబ్బంది ని కూడా ఈ ప్రాంతంలో కేటాయించడం జరిగిందని, మీకు ఎటువంటి ఇబ్బంది తలెత్తిన ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది రెండు బోట్లు ద్వారా సాయం అందిస్తామన్నారు. ప్రజలు ఎటువంటి పరిస్థితిలోనూ తెప్పలు ఉపయోగించి ఏరు దాటే ప్రయత్నం చేయ కూడదని తెలిపారు. రాజంపేట సబ్ కలెక్టర్ పల్లంపాడు గ్రామ ప్రజలతో నిత్యం పరిస్థితి తెలుసుకుంటూ వారికి కావలసిన సాయాన్ని అందు బాటులో ఉండే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది కూడా అప్ర మత్తంగా ఉండాలని, 24/7 మూడు షిఫ్ట్‌లు విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖ వారితో సమన్వయం చేసుకొని ఎప్పటికప్పుడు పరిస్థితిని సబ్ కలెక్టర్ మరియు పోలీస్ కంట్రోల్ రూమ్‌కు తెలపాలన్నారు.

నందలూరు : కన్యక చెరువును పరిశీలిస్తున్న కలెక్టర్ నిశాంత్ కుమార్

భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

భూ వివాదాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ప్రజల సమస్యలు, అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రిని పలువురిని కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు నాయకులు దుశ్శాలవ, పుష్ప గుచ్ఛమ్మలతో మంత్రిని సన్మానించారు.

సిఇఒతో చర్చించిన మంత్రి..: పట్టణంలోని స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డితో ఐపిఎస్ ప్లానర్స్ అండ్ ఇంజినీర్స్ సిఇఒ మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలో బస్సుల సేఫ్టీ, నాణ్యత గురించి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో బస్సుల యజమానులకు ప్రయాణికుల సేఫ్టీ ముఖ్యం అని కావాల్సిన ప్రమాణాలను పాటించాలని తెలిపారు.

సిసి రోడ్లను ప్రారంభించిన మంత్రి

గాలివీడు: మండలంలోని గోరాన్‌చెరువు పంచాయతీ కాసర్ల గంగమ్మ గుడి వద్ద మంగళవారం రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి రూ.38.80 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. కసర్ల గంగమ్మ గుడి వరకు రూ.30 లక్షలు సిసి రోడ్డు దాసరి వాళ్ళపల్లి నుంచి ఎంపిపి స్కూల్ వరకు రూ.8.80 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దాసరిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బి.కె.మహమ్మద్ రియాజ్, ఫరీద్‌బాషా, బీదర్, ధర్మారెడ్డి, అక్కిరెడ్డిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున, గాలివీడు సహకార సంఘం చైర్మన్ శ్రీనివాసులురెడ్డి, మండల టిడిపి నాయకుడు హేమకుమార్‌రెడ్డి, కొత్తమెట్ల సాయినాథ్‌రెడ్డి, నర్సిరెడ్డి, వెంకటశివారెడ్డి, రెడ్డిపల్లి, వ్యవసాయం మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఎడం లక్ష్మయ్య, రామానుజులురెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మీటే నాయక్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

టిడిపిలో పలువురు చేరిక : మండలంలోని గోరాంచెరువు, దాసరిగాండ్లపల్లిలో మాజీ సర్పంచ్ దాసరి నాగిరెడ్డి, మాజీ ఎంపిటిసి దాసరి చిన్నరెడ్డి ఆధ్వర్యంలో వారితోపాటు 20 కుటుంబాలు మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సమక్షంలో వైసిపి నుంచి టిడిపిలో చేరారు. టిడిపి కండువాలు వేసి వారిని మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిసి రోడ్లను ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

విఠలం సచివాలయంలో ద్విచక్రవాహనాలను పార్కింగ్ చేసిన ఉద్యోగులు

సచివాలయమా? వాహనాల పార్కింగ్ స్థలమా?

ప్రజాశక్తి-వాల్మీకపురం

మండలంలోని విఠలం సచివాలయంలో ఉద్యోగులు ఏకంగా ద్విచక్రవాహనాలను సచివాలయం లోపల పార్కింగ్ చేయడంపై ప్రజలు మండిపడుతున్నారు. ద్విచక్రవాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు సచివాలయాలను ఏర్పాటు చేశారని ప్రశ్నిస్తున్నారు. వివిధ పనులపై సచివాలయాలకు వచ్చే వారికి కనీసం కూర్చునేందుకు అవసరమైన కుర్చీలు కూడా లేకపోవడంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎండకు, వానకు వాహనాలు దెబ్బతినకుండా సచివాలయం లోపల వాహనాలను పార్కింగ్ చేయడంతో ప్రజలకు వచ్చేందుకు కూడా ఇబ్బంది పడుతున్నారు. సచివాలయం లోపల ఎందుకు పార్కింగ్ చేస్తున్నారని అడిగితే మేమంతా.. మా ఇష్టం అని బెదిరిస్తున్నారని, ఉద్యోగులను ఎవరైనా ప్రశ్నిస్తే విధులకు ఆటంకం కలిగిస్తున్నారని కేసులు పెడుతామని బెదిరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా ఏదైనా పని మీద వెళ్తే గంటలు తరబడి వేచి చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

'సరస్వతిపల్లె' సిఇఒ సస్పెన్షన్

ప్రజాశక్తి-రామాపురం: మండలంలోని సరస్వతిపల్లి సహకార పరపతి సంఘం సిఇఒను త్రీ మ్యాన్ మ్యాన్ కమిటీ సస్పెన్షన్ చేసినట్లు సరస్వతిపల్లి సహకార పరపతి సంఘం అధ్యక్షుడు గాలివీటి సురేంద్రారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు మండలంలోని సరస్వతిపల్లి సహకార పరపతి సంఘంలో సిఇఒగా పనిచేస్తున్న యు.నాగేశ్వర్‌రెడ్డి అవినీతి, నిధుల దుర్వినియోగం, అక్రమ లావాదేవీలు, సంఘం ఖాతా పుస్తకాల రికార్డులు ట్యాంపరింగ్‌కు పాల్పడినట్లు విచారణలో తేలడంతో త్రీ మెన్ కమిటీ పాలక మండలికి సమావేశం నిర్వహించి తీర్మానం చేసి సస్పెన్షన్ సిఫారసు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు

జిల్లా కో-ఆర్డినేటర్‌గా శివలక్ష్మి నియామకం

ప్రజాశక్తి-రాయచోటి: జిల్లా నేషనల్ గ్రీన్ కార్ప్ జిల్లా కో-ఆర్డినేటర్‌గా బి. శివలక్ష్మిని నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈమె ప్రస్తుతం వీరబల్లి మండలం పెద్దివీడు రెడ్డివారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నారు. ఎపి ఎన్‌జిసి జిల్లా కో-ఆర్డినేటర్‌గా నియామక ఉత్తర్వులు అందుకున్న అనంతరం ఆమె జిల్లా విద్యాశాఖ అధికారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా విద్యాశాఖ అధికారికి, ఎన్జీసి రాష్ట్ర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అన్నమయ్య జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పర్యావరణ పరిరక్షణ క్లబ్బులు ఏర్పాటు అయ్యేటట్లు చూసి, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడతానని తెలిపారు. పర్యావరణ సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కోసం ర్యాలీలు, సదస్సులు, వర్క్ షాప్‌లు, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తానని ఆమె చెప్పారు. కార్యక్రమంలో డైట్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

సాయికుమార్‌కు ఎస్‌ఎఫ్‌ఐతో సంబంధం లేదు

ప్రజాశక్తి -రాయచోటి అర్బన్

శెట్టిపల్లి సాయికుమార్‌కు ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి సంఘానికి ఎటువంటి సంబంధం లేదని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సర్వేపల్లి నరసింహ, డి.వి. రమణ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో సాయికుమార్ ఎస్‌ఎఫ్‌ఐలో పనిచేసినప్పటికి కొన్ని కారణాల రీత్యా సంఘం నుండి రిలీవ్ చేశామన్నారు. అప్పటినుండి సంఘానికి అతనికి ఎటువంటి సంబంధం లేదన్నారు. సోమవారం పట్టణానికి చెందిన చౌడేశ్వరి డ్వాక్రా గ్రూప్ మహిళలు ఎస్‌ఎఫ్‌ఐ చెందిన సాయికుమార్ తమను వేధిస్తున్నట్టు, బ్లాక్మెయి లింగ్ చేస్తున్నట్టు జిల్లా జాయింట్ కలెక్టర్, ఫిర్యాదు చేశారన్నారు. డ్వాక్రా మహిళలు పూర్తి సమాచారం తెలుసు కోకుండా సాయికుమార్ చేస్తున్న తప్పులను ఎస్‌ఎఫ్‌ఐ మీదకు నెట్టడం తగదు అన్నారు. సాయికుమార్‌తో ఎస్‌ఎఫ్‌ఐకి ఎలాంటి సంబం ధం లేదని వారు స్పష్టం చేశారు. ఇప్పటికైనా పట్టణంలోని అన్ని శాఖల అధికారులు, ప్రయివేటు, కార్పొరేట్ కళాశాలలు, పాఠశాలల యాజమాన్యం ఈ విషయాన్ని గుర్తెరగాలనీ కోరారు. బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఉద్యోగుల డిమాండ్లను దశలవారీగా పరిష్కరిస్తాం : మంత్రి

మంత్రిని సన్మానిస్తున్న ఎన్‌జిఒ నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి అర్బన్

ఎపి ప్రభుత్వం ఉద్యోగుల సమ స్యలను, డిమాండ్లను దశలవారీగా పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణం లోని క్యాంపు కార్యాలయంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డిని ఎపిఎన్‌జిఒ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటీవల నూతనంగా ఎంపికైన ఎపి ఎన్‌జిఒ అన్నమయ్య జిల్లా అడ్‌హక్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులకు కొద్ది రోజుల కిందటకే ఒక డిఎ ప్రకటించామని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తాను అన్ని వేళలా ముందుంటానని పేర్కొన్నారు. ఉద్యోగులు ప్రభుత్వం పథకాలను ప్రజలకు సకాలంలో అందించాలన్నారు. మొంథా తుపాన్ నేపథ్యంలో ఉద్యోగులందరూ ప్రజలకు అందు బాటులో ఉండి వర్షాల కారణంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలంటూ కోరారు. మంత్రిని కలుసుకున్న వారిలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్ యాదవ్, అన్నమయ్య జిల్లా ఆడ్‌హక్ కమిటీ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు నిత్య పూజయ్య, అన్నమయ్య జిల్లా కన్వీనర్ శ్రీనివాసన్, రాయచోటి తాలూకా కార్యదర్శి మహాదేవ, కోశాధికారి దేవేంద్ర, శివారెడ్డి రవిశంకర్, మహబూబ్ బాషా, గంగాధర్ పాల్గొన్నారు.

అవినీతి రహిత సమాజ నిర్మాణానికి కృషి : డిఆర్‌ఒ

ప్రజాశక్తి- రాయచోటి

నూతనంగా విధుల్లో చేరుతున్న అధికారులు, సిబ్బంది చట్టానికి లోబడి విధులు నిర్వహించడంతోపాటు అవినీతి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని డిఆర్‌ఒ మధుసూదన్‌రావు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్‌లో విజిలెన్స్ అవగాహన వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సర్వీసులో ఎసిబి కేసులో వల్ల పట్టుబడిన అధికారులు, సిబ్బందిని స్వయంగా చూశానని, వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. కడప రేంజ్ ఎసిబి ఇన్‌స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ అవినీతి రహిత సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా విజిలెన్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా పేర్కొన్నారు. నవంబర్ 2 వరకు వారోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఏర్పడిన తర్వాత రాష్ట్రాలలో అవినీతి నిరోధక కార్యాలయాలు ఏర్పాటు చేశారని చెప్పారు. చట్టపరంగా వచ్చే ఆదాయం మినహా ఎటువంటి నగదు, బహుమతులు వంటివి తీసుకుంటే చట్టపరంగా లంచం తీసుకున్నట్లు అవుతుంది అన్నారు. చట్టం ప్రకారం 95 శాతం కేసులలో శిక్ష పడుతుందని పేర్కొన్నారు. అధికారుల స్థాయి నుంచి నాలుగవ తరగతి స్థాయి ఉద్యోగుల వరకు అందరూ చట్టానికి లోబడి పని చేయాలన్నారు. ఎసిబి కేసులో పట్టుబడితే కఠిన చర్యలు ఉంటాయని, వాటి నుంచి బయటపడడానికి కనీసం 15 సంవత్సరాల పైన సమయం పడుతుందని కాబట్టి ఉద్యోగులందరూ జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. అవినీతి కేసులపై ఫిర్యాదు చేసేందుకు 1064, 9440446 191 నెంబర్లను సంప్రదించ వచ్చన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఆర్‌ఒ మధుసూదన్‌రావు

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

2029లో వైసిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నూతన కమిటీలకు నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో నూతన కమిటీల బాధ్యతలు చేపట్టిన వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం నూతన కమిటీలు కృషి చేయాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు మరింత ప్రాధాన్యత ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను ప్రజలకు వివరించాలని, విభాగాల వారీగా వారికి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు. 2029 శాసనసభ ఎన్నికల్లో వైసిపిని గెలిపించుకొని జగన్మోహన్‌రెడ్డిని మరోసారి సిఎంను చేసుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుదామని పేర్కొన్నారు. వివిధ కమిటీలలో తమకు అవకాశం కల్పించిన పలువురు నిస్సార్ అహమ్మద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామన్నారు.

పంటల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోండి : జెడిఎ

ప్రజాశక్తి-వాల్మీకిపురం

తుపాన్ కారణంగా పంటల్లో నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శివనారాయణ సూచించారు. మొంథా తుపాన్ వల్ల వర్షం కురుస్తున్న నేపథ్యంలో మంగళవారం ఆయన మండలంలో పర్యటించారు. చింతపర్తిలో వరిపంటను పరిశీలించి, సాగు విస్తీర్ణం, దిగుబడులు, కోత తేదీలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాన్ ఉండడం వలన ముఖ్యంగా వరి, టమోటా పంటల్లో నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ఏదైనా పంటలు దెబ్బతింటే వెంటనే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు, సిబ్బంది తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎడిఎ నాగప్రసాద్, ఎఒ మురళీ మోహన్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల ఎంపిక వాయిదా

ప్రజాశక్తి - రాయచోటి

అన్నమయ్య జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో రాయచోటి నక్కవాండ్లపల్లి డిఎస్‌ఎ క్రికెట్ స్టేడియంలో ఈనెల 28, 29, 30, 2025 తేదీలలో నిర్వహించ తలపెట్టిన సివిల్ ఉద్యోగుల క్రీడా పోటీలు, క్రీడాకారుల జిల్లా స్థాయి ఎంపికలు, మొంథా తుపాన్ ప్రభావం కారణంగా వాయిదా వేసినట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి జి. చంద్రశేఖర్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. మొంథా తుపాను కారణంగా వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం వల్ల, క్రీడాకారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు. ఈ సివిల్ సర్వీసెస్ క్రీడా ఎంపికల కొత్త తేదీలను రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు నిర్ణయించి, తక్షణమే తెలియజేయబడుతాయని ఆయన తెలిపారు.జిల్లాలోని అన్ని సివిల్ విభాగాల ఉద్యోగులు (పురుషులు, మహిళలు) ఈ మార్పును గమనించి, కొత్త తేదీల ప్రకటన వరకు తమ అభ్యాసం కొనసాగించాలని తెలిపారు.

ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

విద్యార్థుల సౌలభ్యం కోసం ప్రభుత్వం పాఠశాలల్లోనే ఆధార్ కేంద్రాలను ఏర్పాటుచేసి ఆధార్ సేవలను అందిస్తున్నదని ఎంఇఓ రమేష్‌బాబు, ఎంఇఓ పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వారికి అవసరమైన ఆధార్ సేవలను పాఠశాలల్లోనే పొందడానికి పాఠశాలల్లోనే ప్రత్యేకంగా ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. ప్రత్యేకంగా ఆధార్ కేంద్రాలను పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆధార్‌కార్డులో అవసరమైన మార్పు చేర్పులను ఈనెల 31వ తేదీ వరకు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే మోడల్ హై స్కూల్లో ఒక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, జడ్‌పి హైస్కూల్ (తెలుగు)లో మరో ఆధార్ కేంద్రాన్ని విద్యార్థుల కోసం ఏర్పాటు చేశామన్నారు. పాఠశాలలోని ఉపాధ్యాయులకు కూడా విద్యార్థులకు అవసరమైన ఆధార్ సేవలను ఆధార్ కేంద్రాల నుంచి అందించాలని సూచించారు.

చేపల చెరువుల వేలం పాట వాయిదా

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

రెడ్డివారిపల్లె గ్రామ పరిధిలోని చేపల చెరువులకు మంగళవారం నిర్వహించదలచిన వేలం పాటను వాయిదా వేసినట్లు సర్పంచ్ నూతన కాలవ రెడ్డప్ప నరేంద్ర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డివారిపల్లె గ్రామ పరిధిలోని ఐదు చెరువులలో చేప పులసాయంకై వేలంపాటను నిర్వహించదలచామన్నారు. ప్రస్తుతం తుఫాను కారణంగా వర్షాలు పడుతున్నందున చేపల చెరువుల వేలం పాటను వాయిదా వేసామన్నారు. వేలంపాటకు త్వరలో మరో తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ప్రజలు ఇది గమనించి సహకరించాలన్నారు.

నేడు బి.కొత్తకోట మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండల సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించ నున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అబ్దుల్‌ఖుమర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాల అమలు తీరుపై ఈ సమావేశంలో చర్చించనున్నామన్నారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను సిద్ధం చేసుకొని రావాలన్నారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపిపి, జడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని పేర్కొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-రామాపురం

మొంథా తుఫాన్ ప్రభావంతో మండలంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశాలు ఉండడంతో మండల ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ వెంకటేశ్వర్లు సూచించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం మండలస్థాయి అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ వల్ల వస్తున్న వర్షాలు తగ్గే వరకు అప్రమత్తంగా ఉండి అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. **రాయచోటి:** తుఫాన్ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ పి.నరసింహ కుమార్ పేర్కొన్నారు. మంగళ వారం తుఫాను ప్రభావం ఎక్కువ అవుతుండడంతో కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశాల మేరకు గుంటిమడుగులో లోతట్టు ప్రాంత ప్రజలను హెచ్చరించారు.

గుండెపోటుతో విశ్రాంత ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి-గాలివీడు : రాయచోటి పట్టణంలోని బోస్ నగర్ కు చెందిన వెలుగు. జోళ్ సత్యారావు(66)గుండెపోటుతో మృతి చెందారు. వీరబల్లి మండలంలోని పెద్దవీడు ఉన్నత పాఠశాలలో బైలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందారు. మృతుడి భార్య మేరీ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. కుమార్తె ఆశ ఎస్తేర్ మనవరాలు, అన్నదమ్ములు, అక్క చెల్లెలు అందరూ కూడా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఉద్యోగ విరమణ పొందారు. ఆయన మృతదేహాన్ని బుధవారం సుండుపల్లె క్రాస్ వద్ద ఉన్న సమాధుల తోటలో ఖననం చేయనున్నారు. రాయలసీమ జిల్లాలతో పాటు హైదరాబాద్, బెంగళూరు ప్రాంతాల నుంచి కూడా అనేక మంది తరలి వచ్చి ఆయనకు నివాళులు అర్పించి వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు.

చెరువులో పడి వృద్ధుడు...

ప్రజాశక్తి-వాల్మీకిపురం : మతిస్థిమితం లేని ఓ వ్యక్తి ప్రమాదవ శాత్తు చెరువులో పడి మృతి చెందిన సంఘటన మంగళవారం ఉదయం మండలంలోని విఠలం వద్ద వెలుగు చూసింది. కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు.. మండలంలోని చింతపర్తి ఆర్ఎస్ రోడ్డుకు చెందిన వెంకటరమణ(75) గత మూడు రోజులుగా కనిపించడం లేదని తెలిపారు. అతనికి మతిస్థిమితం సరిగా లేనందున ఎక్కడికి వెళ్లాడో తెలియక కుటుంబ సభ్యులు వెతికారు. ఎట్టకేలకు మంగళవారం విఠలం సమీపంలోని రామస్వామి చెరువులో మృతదేహం తేలుతుండడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వాల్మీకిపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

గంజాయిని కూకటివేళ్లతో పెకలిస్తాం

- వరుసగా రెండో రోజు మరో ఇద్దరు అరెస్టు
- రెండు కిలోల గంజాయి స్వాధీనం : డిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె డివిజన్‌లో గంజాయిని కూకటి వేళ్లతో పెకిలిస్తామని, గంజాయి రహిత మదనపల్లె డివిజన్‌ను తయారు చేస్తామని డిఎస్‌పి మహేంద్ర పేర్కొన్నారు. గంజాయి విక్రేతలపై వరుస దాడులు చేపట్టిన పోలీసులు సోమవారం మదనపల్లె రెండవ పట్టణ పోలీసుస్టేషన్‌లో ఇద్దరిని అరెస్టు చూపగా మంగళవారం మదనపల్లె రూరల్ పోలీస్ స్టేషన్‌లో మరో ఇద్దరిని అరెస్టు చూపించారు. అరెస్టుకు సంబంధించి డిఎస్‌పి మహేంద్ర, సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ కురబలకోట మండలం, అంగళ్లులో గంజాయి వాడకం ఎక్కువగా ఉండడంతో ఆ ప్రాంతంలో నిఘా ఉంచినట్లు తెలిపారు. కురబలకోట ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఎస్‌ఐ దిలీప్ కుమార్ సిబ్బందితో తనిఖీలు చేస్తుండగా పట్టణంలోని మంజునాథ కాలనీకి చెందిన మూడే మణికంఠనాయక్, పోతబోలు గ్రామం, కురవపల్లికి చెందిన మలకుంట్ల గోవిందు ద్విచక్ర వాహనంలో వస్తూ పోలీసులను చూసి వెను తిరగడంతో అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారి వద్ద తనిఖీ చేయగా రెండు కిలోల గంజాయి పట్టుకున్నట్లు తెలిపారు. వారి అరెస్టు చేసి విచారించగా శివశంకర్, ఆలీ, శివ, బన్ను, తేజ అనే వారి దగ్గర నుంచి గంజాయి కొనుగోలు చేసి 10, 20 గ్రాముల ప్యాకెట్లు తయారుచేసి ఇంజినీరింగ్ కళాశాలల వద్ద, బస్టాండ్ కూడలిలో విక్రయిస్తున్నట్లు అంగీకరించారన్నారు. ఇద్దరిపై ఎన్‌డిపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి, అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. గంజాయిపై ఉక్కు పాదం మోపుతున్నామని, క్రమంగా తనిఖీలు చేపట్టి, విస్తృత దాడులు చేపట్టి గంజాయి సరఫరా చేస్తున్నా, విక్రయిస్తున్నా, వినియోగిస్తున్న వారిని అరెస్టు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. గంజాయి రహిత మదనపల్లె డివిజన్‌గా తయారు చేయడమే లక్ష్యమని ప్రజలు సైతం పోలీసులకు సహకరించాలని కోరారు.

నిందితుల అరెస్టు చూపుతున్న పోలీసులు

జీవితాలను నాశనం చేసుకోవద్దు

గంజాయికి ఒకసారి అలవాటు పడితే జీవితం అంధకారమవుతుందని, గంజాయి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని డిఎస్‌పి హితవు పలికారు. ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను పర్యవేక్షించాలని, వారిలో ఏవైనా మార్పులు గమనిస్తే వెంటనే వారు చదువుతున్న కళాశాలలకు వెళ్లి విచారణ చేయాలన్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఫలితం లేదని, గంజాయికి అలవాటు పడిన వారిని మొగ్గలోనే తుంచేయాలని తెలిపారు. ఇటీవల మదనపల్లె పట్టణంలో 13మంది యువత, విద్యార్థులు గంజాయి వినియోగిస్తున్న వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చమన్నారు. వారిలో పరిపూర్ణ మార్పు తీసుకొచ్చేందుకు చిత్తూరులోని డిఅడిక్షన్ సెంటర్‌కు తరలించమన్నారు. 30 రోజుల పాటు వారు ఆ సెంటర్లోనే ఉండి శిక్షణ తీసుకుని గంజాయి, మత్తు పదార్థాలకు దూరమయ్యేందుకు అవకాశం ఉందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పిల్లలను గమనిస్తూ ఎవరిలోనైనా ఇలాంటి అవ లక్షణాలున్నట్లు గుర్తించి, తమ దృష్టికి తెస్తే వారిని డిఅడిక్షన్ సెంటర్ కు తరలిస్తామని తెలిపారు.

వరద బాధితులకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

కోడూరు పట్టణంలోని నారాయణ స్కూల్, హెచ్‌ఎంఎం ఉన్నత పాఠశాల, గౌరీ శంకర్ హై స్కూల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. వరద బాధితుల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. సౌకర్యాలు ఎలా ఉన్నాయి అని అధికారులు పరిశీలించారు. మొంథా తుఫాన్ ప్రభావం రైల్వే కోడూరులో పెద్దగా చూపకపోవడంతో ఇటు ప్రజలు అటు అధికారులు ప్రస్తుతానికి ఊపిరి పీల్చుకున్నారు. ఎంపిడిఒ నాగిరెడ్డి, పంచాయతీ ఇఒ వరప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివశంకర్‌రాజు రెవెన్యూ, విద్యుత్, మండల పరిషత్ తదితర శాఖల అధికారులు వరద ప్రాంతాలను పర్యటించి ఉన్నతాధికారులకు నివేదిక ఎప్పటికప్పుడు అందిస్తున్నారు. **నిమ్మనపల్లి :** తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండలంలో మూడు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ తపస్విని, ఎంపిడిఒ రమేష్‌బాబు తెలిపారు. మండలంలో మోడల్ హై స్కూల్, కెజిబివి పాఠశాల, జడ్‌పి హైస్కూల్ (తెలుగు)లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను వారు తనిఖీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ బాలరాజు, ఎంఇఒ పద్మావతి, ఎస్‌ఐ తిప్పేస్వామి, ఆర్‌ఐ రమేష్, విఆర్‌ఒ పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుపాన్ ప్రభావంతో ఆదర్శ పాఠశాలలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని తహశీల్దార్ బావజాన్, సిఐ గోపాల్‌రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రెడ్డి శేఖర్ మంగళవారం పరిశీలించారు. మొంథా తుఫాను బాధితుల కోసం ఏర్పాటు చేసిన కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ ఉన్నటువంటి సిబ్బందిని ఇక్కడ ఆవాసం పొందే ప్రజలకు ఎటువంటి ఆసౌకర్యాలు లేకుండా చూసుకోవాలని, తుపాను ప్రభావం వల్ల వచ్చేటువంటి ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని సిబ్బందికి తెలియజేశారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బి.ఎస్. లిశానందిని, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివా సులునాయక్, ఉపా ధ్యాయ సిబ్బంది సురేంద్ర, వ్యాయామ ఉపాధ్యాయులు సుధీర్ కుమార్, బాలికల వసతి గృహం వార్డెన్ రెడ్డి లక్ష్మి, ఎఎన్‌ఎం నిర్మల,ఆశా వర్కర్ పాల్గొన్నారు. **కలికిరి:** తుఫాను బాధితులకు మహల్ జడ్‌పి హైస్కూల్లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఒ భానుమతి రావు తెలిపారు. మొంత తుఫాను ప్రభావంతో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న గ్రామాల్లో ఇళ్లలోకి నీరు వచ్చి ప్రజలు ఇబ్బం ధులకు గురికాకుండా ఉండేందుకు వారికోసం పునరావస్తు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. **కలకడ:** తుఫాన్ బాధితులకు మండలం లో మూడు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఒ భాను ప్రసాద్ తెలిపారు. తుఫాన్ వలన మండలంలో ఉన్న గ్రామాలలో గృహం లో పడిపోయిన, నివాస స్థలాలు లేకపోయినా అటువంటి వారికి మండలంలో మూడు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. మండలం లోని బాటవారిపల్లి పంచాయతీ బాటవారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల కేంద్రమైన కలకడ ఆదర్శ పాఠశాల, కోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ను పునరావాస కేంద్రాలుగా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

మాట్లాడుతున్న కలకడ ఎంపిడిఒ భానుప్రసాద్

చెరువు కట్టలు బలంగా నిర్మించాలి : నిస్సార్

ప్రజాశక్తి-మదనఅర్బన్ :మొంథా తుపాన్ ప్రభావంతో రెండు రోజులపాటు ఏకధాటిగా వర్షాలు పడుతుండడంతో మదనపల్లె నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ మంగళవారం మండలంలోని పలు చెరువులను పరిశీలించారు. ఇందులో చికలబైలు సమీపంలోని కదిరమ్మ చెరువు, లచ్చారెడ్డి చెరువు, వెంకటమ్మ చెరువు, ఓబులనాయుని చెరువులను పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు. చెరువు కట్టలు బలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఎక్కడైనా లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయాలని తెలిపారు. గండిపడిన, చిన్నపాటి కొంగుబాటులోనైనా వెంటనే గుర్తించి చెరువులు తెగిపోకుండా కట్టలను పటిష్టం చేయాలని సూచించారు.విపత్కర పరిస్థితులలో వైసిపి శ్రేణులు అండగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ప్రసాద్‌బాబు, నాగిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మునిశేఖర్, నరసింహులు, కొత్తపల్లి మహేష్, మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా 'దొమ్మలపాటి' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రజాభిమానం చూరగొన్న నాయకుడు టిడిపి మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్‌అని ఆ పార్టీ యువనాయకులు మల్లెం ప్రకాష్‌నా యుడు, కాశీ శ్రీరామ్ వాల్మీకి, సుబ్రహ్మణ్యంరెడ్డి, ప్రభాకర్, సికిందర్ బాషా, పసుపులేటి శ్రీనివాసులు, సిబీఎన్ రెడ్డి శేఖర్ నాయుడు, అశోక్ నాయుడు, బాలు నాయుడు, శివ అన్నారు. మంగళవారం దొమ్మలపాటి రమేష్ జన్మదిన వేడుకలను రింగ్‌రోడ్డు, అన్నమయ్య సర్కిల్, దొమ్మలపాటి ఎస్టేట్ నందు ఘనంగా నిర్వహించారు.యువ నాయకులందరూ కేక్ కట్ చేసి, పూలమాల, శాలువాతో సత్కరించి తమ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గం టిడిపిని తన భుజ స్కందాలపై వేసుకొని ముందుకు నడిపించిన నాయకుడని కొనియాడారు.

నీటి ప్రవాహాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

మొంథా తుఫాన్ ప్రభావం వలన చెరువులు, వాగులు, వంకలు నిండి ప్రవహిస్తున్న వాగుల వద్ద అధికారులు, సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిడిఒ మనోహరరాజు అన్నారు. మండలంలో పర్యటించి, నీటి ప్రవాహాలను సందర్శించి, ప్రవాహాలకు ఇరువైపులా ముళ్లకంపలను వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి ప్రవాహాలు ఎక్కువగా ఉండడం వలన ప్రజలు ఇటువైపు వెళ్లకూడదని సూచించారు. చింతపర్తి నుంచి నిమ్మనపల్లి, మూగలమర్రికి వెళ్లే మార్గంలో బాహుదా నీరు ఎక్కువగా వస్తుండడంతో ముళ్లకంపలనువేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ సుధాకర్ రెడ్డి, ఇఒ రెడ్డిశేఖర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **చిన్నమండెం :** మొంథా తుఫాను కారణంగా మండలంలోని అన్ని వాగులు,వంకలు మరియు మాండవ్య నదిని ఎంపిడిఒ టి.సురేష్ బాబు సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనంతరం మండల పరిధిలోని అన్ని సచివాలయాలను సందర్శించి పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు జారీ చేశారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

శివరామిరెడ్డి మృతి తీరని లోటు

ప్రజాశక్తి-మదనపల్లె

మదనపల్లె రెడ్డి సంక్షేమ సంఘం న్యాయ సలహా దారు, సీనియర్ న్యాయవాది ఆవుల శివరామిరెడ్డి భౌతిక కాయానికి మంగళవారం ఆయన గృహంలో మదనపల్లె రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం ప్రధాన కార్యదర్శి కంభం నాగభూషన్ రెడ్డి, సహాయ కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ శివరామిరెడ్డి మృతి తమ సంఘానికి తీరని లోటన్నారు. సీనియర్ న్యాయ వాదిగా ఎంతోసేవాలందించారన్నారు.కార్యక్రమంలో డాక్టర్ పి.ద్వారకనాథ్‌రెడ్డి, సి.తిమ్మారెడ్డి, నాగభూషణరెడ్డి, జి.దేవేందర్ రెడ్డి, పి.ప్రసాద్ రెడ్డి ,ఎం చంద్రశేఖర్ రెడ్డి,పి. రామ మోహన్ రెడ్డి, ఎన్. సురేందర్ రెడ్డి,ఎస్ రెడ్డప్ప రెడ్డి,డి మల్ రెడ్డి,టీ. రాజారెడ్డి, సంఘ సభ్యులు నివాళులు అర్పించారు.

కాపరులకు సూచనలు ఇస్తున్న డాక్టర్ మాలకొండయ్య

గొర్రెల కాపరులు అధికారుల సూచనలు పాటించాలి

ప్రజాశక్తి- కలకడ

మొంథా తుఫాన ప్రభావంతో గొర్రెల కాపరులు అధికారుల సూచనలు పాటించాలని జిల్లా పశుసంవర్ధకశాఖ ఉప సంచాలకులు డాక్టర్ మాలకొండయ్య పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ముడియంవారిపల్లి, గంగాపురం, బాటవారిపల్లి పంచాయతీ పోతువారిపల్లి గ్రామ పంచాయతీలను పరిశీలిం చారు. మొంథా తుఫాన్ కారణంగా రైతులకు తగు సూచనలు సలహాలు ఇచ్చినట్టు తెలిపారు. అధిక వర్షాలు పడుతుండడంతో పాడిరైతులు, పశువుల కాపర్లు, గొర్రెల పెంపకముదారులు పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ తుఫాన్ వల్ల పిడుగులు పడే అవకాశాలు ఉన్నందువల్ల పశువులను, గొర్రెలను చెట్ల కింద ఉంచకుండా వాటిని సురక్షితమైన ప్రాంతాలలో ఉంచాలన్నారు. ఒకవేళ పిడుగుపాటుకు పాడి ఆవు మృతి చెందితే రూ.50వేలు, ఒక్కొక్క గొర్రెకు రూ.75వేలు ప్రభుత్వం నష్టపరిహారంగా చెల్లించడం జరుగుతుందని రైతులకు సూచించినట్టు తెలిపారు.ఎవరికైనా ఇలాంటి విపత్తులు జరిగితే స్థానిక పశువైద్య అధికారులకు సమాచారం అందివాలని సూచించినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎడి కృష్ణయ్య ,నడిమిచర్ల, పాపి రెడ్డిగారిపల్లి పశు వైద్య అధికారులు డాక్టర్.పూర్ణిమ, డాక్టర్.తేజ్ కళ్యాణ్, రైతులు పాల్గొన్నారు.

ముంపునకు గురైన పంటల పరిశీలన

ప్రజాశక్తి-కలికిరి

ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. మండలంలోని గుండ్లూరు, ఈతమానువడ్డిపల్లి గ్రామాలలో జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ పరిశీలించి తీసుకోవలసిన జాగ్రత్తలు రైతులకు తెలిపారు. పంటలలో నిలిచి ఉన్న నీటిని తీసివేయాలని, పడిపోయిన వరి పంటలో వరి గింజలు మొలకెత్తకుండా ఉప్పు ద్రావణం 10 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. కోత కోసి కుప్పమీద వున్న ఎండ బెట్టడానికి వీలులేని పరిస్థితుల లో ఒక క్వింటాల్ ధాన్యానికి ఒక కిలో ఉప్పు , 20 కిలోల పొడి వూక, ఎండు వరిగడ్డిని కలిపితే వారం రోజుల పాటు ధాన్యం మొలకెత్తినా కూడా చెడిపోకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ఎం.మండల హేమలత, నవంత్ బాబు, ఎఇఒ ఇంద్ర, ఆత్మ బిటిఎం అమృత్ కుమార్ రెడ్డి, రైతు సేవ కేంద్రం సిబ్బంది ప్రమీల, నాగేశ్వర నాయక్, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా మహాదేవయ్య

ప్రజాశక్తి-రాజంపేట :కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా మహాదేవయ్యను, అలాగే రెండవసారి మునిసిపాలిటీ పట్టణ అధ్యక్షుడిగా కనిశెట్టి నరేష్‌ను నియమిస్తూ డిసిసి అధ్యక్షులు గాజుల భాస్కర్ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన వారిరువురూ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తామని తెలిపారు. తమపై విశ్వాసంతో తమకు పదవులు కేటాయించిన పిసిసి అధ్యక్షులు షర్మిల, డిసిసి అధ్యక్షుడు గాజుల భాస్కర్, తమకు సహకరించిన రాజంపేట నియోజకవర్గ బాధ్యులు పూల భాస్కర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

రాష్ట్ర స్థాయి తేక్వాండోలో సత్తాచాటిన విద్యార్థులు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి తేక్వాండో పోటీలలో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచారని నీలకంఠరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26, 27 తేదీలలో రైల్వే కోడూరులోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-19 బాలురు, బాలికల తేక్వాండో పోటీలలో ఆదర్శ పాఠశాలకు చెందిన పదవ తరగతి రిషిత్‌వర్మ. బ్రౌన్ మెడల్, 9వ తరగతి విద్యార్థి కార్తీక్ రజత పతకం సాధించారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ లీలాశ్రీహరి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ చంద్రమోహన్‌రాజు, పీడీ శారద, ఆర్‌ఎస్ స్పోర్ట్స్ రవిశంకర్ రాజు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బి.కొత్తకోట ఎస్ఐగా బాలాజీ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - బి.కొత్తకోట

బి.కొత్తకోట పోలీసుస్టేషన్ ఎస్ఐగా బి.సి.బాలాజీ నియమితులయ్యారు. మంగళవారం ఆయన ఎస్ఐగా బాధ్య తలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తామని తెలిపారు. ప్రజల కు నిరంతరం అందుబాటులో ఉండి వారి సంరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని చెప్పారు. పట్టణం కర్ణాటక రాష్ట్రానికి సరిహద్దులో ఉండటంవల్ల ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. పొరుగు రాష్ట్రాల అక్రమ మద్యం రవాణా,నాటుసారా తయారీ,విక్రయాలు, మట్కా, గ్యాంబ్లింగ్, అసాంఘిక నేరాలపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు.

లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట

మొంథా తుఫాన్ నేపథ్యంలో మంగళవారం టిడిపి రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్‌రాజు లోతట్టు ప్రాంతాలలో పర్యటించారు. చెయ్యేరు నదితో పాటు పలు చెరువులను, పొంగిపొర్లుతున్న వాగులు, వంకలను, అలుగు పారుతున్న మందపల్లి పెద్దచెరువును పరిశీలించారు. నీటి ప్రవాహ సమయంలో ఎవరూ నీటిలోకి దిగవద్దని గ్రామస్తులకు సూచించారు. నదీ పరివాహక ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను కోరారు. అనంతరం పులపుత్తూరు శివాలయంలో చెయ్యేరు నది ఉధృతిని పరిశీలించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జోరు వానలో పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు. కూటమి ప్రభుత్వ నాయకులు కూడా అందుబాటులో ఉంటూ ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. వర్షంలో పశువుల కాపరులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

చెయ్యేరు ప్రవాహాన్ని పరిశీలిస్తున్న జగన్మోహన్‌రాజు

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) PRINCIPAL SENIOR CIVIL JUDGE, MADANAPALLE
I.A.No. 273 OF 2021
O.S.No. 445 OF 2011

S.Suresh and another. **...Petitioners/ Plaintiffs**
Vs
R.John Abraham (died) and others.
...Respondents/ Respondents
NOTICE

To
1.Jeeni Paspula, aged about 55 years, D/o. Late Johan Abraham, (Respondent No.3)
2.Meeni Shuba, aged about 52 years, D/o. Late Johan Abraham, (Respondent No.4)
3. Beeni Shuba Kunarasa, aged about 50 years, D/o. Late Johan Abraham, (Respondent No.5)
4.Soni Reeba, aged about 47 years, D/o. Late Johan Abraham, (Respondent No.6)
5.Joson Chembarlian, aged 44 years, S/o. Late Johan Abraham, (Respondent No. 7)
Respondents No.3 to 7 are Christians, residing at Door No. 17/100-1, New Eastpeta, Madanapalle town and post, Annamayya District.

Please take notice that the above petition filed in the above suit is posted to 3.11.2025 for your appearance. If you fail to appear before the said Court on 03.11.2025, at 10:30 AM forenoon either in person or through an Advocate you will be set ex-parte and the petition will be determined in your absence.

//By Order of the Court//
B. AMARANATHA REDDY,
Advocate,
MADANAPALLE.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) PRINCIPAL SENIOR CIVIL JUDGE, MADANAPALLE
I.A.No. 274 OF 2021
O.S.No. 445 OF 2011

S.Suresh and another. **...Petitioners/ Plaintiffs**
Vs
R.John Abraham (died) and others.
...Respondents/ Respondents
NOTICE

To
1.Jeeni Paspula, aged about 55 years, D/o. Late Johan Abraham, (Respondent No.3)
2.Meeni Shuba, aged about 52 years, D/o. Late Johan Abraham, (Respondent No.4)
3. Beeni Shuba Kunarasa, aged about 50 years, D/o. Late Johan Abraham, (Respondent No.5)
4.Soni Reeba, aged about 47 years, D/o. Late Johan Abraham, (Respondent No.6)
5.Joson Chembarlian, aged 44 years, S/o. Late Johan Abraham, (Respondent No. 7)
Respondents No.3 to 7 are Christians, residing at Door No. 17/100-1, New Eastpeta, Madanapalle town and post, Annamayya District.

Please take notice that the above petition filed in the above suit is posted to 3.11.2025 for your appearance. If you fail to appear before the said Court on 03.11.2025, at 10:30 AM forenoon either in person or through an Advocate you will be set ex-parte and the petition will be determined in your absence.

//By Order of the Court//
B. AMARANATHA REDDY,
Advocate,
MADANAPALLE.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) PRINCIPAL SENIOR CIVIL JUDGE, MADANAPALLE
I.A.NO. 380 OF 2024
O.S.NO. 445 OF 2011

S.Suresh and another. **...Petitioners/ Plaintiffs**
Vs
R.John Abraham (died) and others.
...Respondents/ Respondents
NOTICE

To
1.Jeeni Paspula, aged about 55 years, D/o. Late Johan Abraham, (Respondent No.3)
2.Meeni Shuba, aged about 52 years, D/o. Late Johan Abraham, (Respondent No.4)
3. Beeni Shuba Kunarasa, aged about 50 years, D/o. Late Johan Abraham, (Respondent No.5)
4.Soni Reeba, aged about 47 years, D/o. Late Johan Abraham, (Respondent No.6)
5.Joson Chembarlian, aged 44 years, S/o. Late Johan Abraham, (Respondent No. 7)
Respondents No.3 to 7 are Christians, residing at Door No. 17/100-1, New Eastpeta, Madanapalle town and post, Annamayya District.

Please take notice that the above petition filed in the above suit is posted to 3.11.2025 for your appearance. If you fail to appear before the said Court on 03.11.2025, at 10:30 AM forenoon either in person or through an Advocate you will be set ex-parte and the petition will be determined in your absence.

//By Order of the Court//
B. AMARANATHA REDDY,
Advocate,
MADANAPALLE.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) - PILER.
I.A.No.70/2024; I.A.No. 35/2020
IN O.S.No. 4/2008

Sri Vootukuri Chinna Reddeppa Reddy and others **...Plaintiffs**
Vs
Sri Veeramreddigari Adinarayana Reddy and others. **...Defendants**
NOTICE TO 7TH RESPONDENT

R7) Sri Veeramreddigari Dwarakanadha Reddy, S/o Venkata Reddy, residing at Seenappagaripalli, Gyarampalli Village, Kambhamvaripalli Mandal, Chittoor District.

Sir, Please take notice that the above petitioners /plaintiffs filed the above petition in the above suit against you in the above court and the said case is posted to 31-10-2025 at 10:30 A.M. for your appearance either in person or through an advocate and to file your objections if any. Otherwise the matter will be decided ex-parte.

//By Order of the Court//
G. SIVA KUMAR REDDY,
Advocate,
PILER-517 214.
Mobile: 99518 96569.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) - PILER.
I.A.No.71/2024; I.A.No. 36/2020
IN O.S.No. 4/2008

Sri Vootukuri Chinna Reddeppa Reddy and others **...Plaintiffs**
Vs
Sri Veeramreddigari Adinarayana Reddy and others. **...Defendants**
NOTICE TO 7TH RESPONDENT

R7) Sri Veeramreddigari Dwarakanadha Reddy, S/o Venkata Reddy, residing at Seenappagaripalli, Gyarampalli Village, Kambhamvaripalli Mandal, Chittoor District.

Sir, Please take notice that the above petitioners/ plaintiffs filed the above petition in the above suit against you in the above court and the said case is posted to 31-10-2025 at 10:30 A.M. for your appearance either in person or through an advo-cate and to file your objections if any. Otherwise the matter will be decided ex-parte.

//By Order of the Court//
G. SIVA KUMAR REDDY,
Advocate,
PILER-517 214.
Mobile: 99518 96569.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) - PILER.
I.A.No.72/2024; I.A.No. 37/2020
IN O.S.No. 4/2008

Sri Vootukuri Chinna Reddeppa Reddy and others **...Plaintiffs**
Vs
Sri Veeramreddigari Adinarayana Reddy and others. **...Defendants**
NOTICE TO 7TH RESPONDENT

R7) Sri Veeramreddigari Dwarakanadha Reddy, S/o Venkata Reddy, residing at Seenappagaripalli, Gyarampalli Village, Kambhamvaripalli Mandal, Chittoor District.

Sir, Please take notice that the above petitioners/ plaintiffs filed the above petition in the above suit against you in the above court and the said case is posted to 31-10-2025 at 10:30 A.M. for your appearance either in person or through an advo-cate and to file your objections if any. Otherwise the matter will be decided ex-parte.

//By Order of the Court//
G. SIVA KUMAR REDDY,
Advocate,
PILER-517 214.
Mobile: 99518 96569.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MADANAPALLE
I.A.No. 187 OF 2025
O.S.No. 149 OF 2017

Payala Chinnamma and another.
...Petitioners/Plaintiffs
Vs
Payala Venkatramana Reddy and others.
...Respondents/Defendants
NOTICE

To
Respondent No. 3: Shaik Fayaz Ahammed, aged 59 years, S/o. Shaik Abdul Rahim Sab, Muslim, residing at Simham Street, B. Kothakota Post and Manal, Annamayya district (Proposed defendant No.3)

Please take notice that the above petition filed in the above suit is posted to 3.11.2025 for your appearance. If you fail to appear before the said Court on 03.11.2025, at 10:30 AM forenoon either in person or through an Advocate you will be set ex-parte and the petition will be determined in your absence.

//By Order of the Court//
B. AMARANATHA REDDY,
Advocate, MADANAPALLE.

ఝరికోన పరిసర ప్రజలు జాగ్రత్తగా ఉండాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-కలకడ

తుపాన్ ప్రభావం దృష్ట్యా కె.వి పల్లి మండలం తువ్వపల్లె సమీపంలోని ఝరికోనను రాయచోటి ఆర్‌డిఒ శ్రీనివాసులు పరిశీలించారు. మండలంలోని కలకడ, కేవీ పల్లి సరిహద్దులలో ఉన్న ఝరికోననదిలో నీటి ఉధృతి పరిశీలించినట్లు ఆయన తెలిపారు.రాత్రి వేళల్లో వాహనదారులు, పాదచారులు ఆ దారిలో వెళ్లకుండా, దారిని మూసివేసినట్లు తెలిపారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కలకడ తహశీల్దార్ మహేశ్వరిబాయి, కె.విపల్లి తహశీల్దార్ నరేంద్ర కుమార్, విఆర్‌ఒ రవిచంద్రన్, మనోహర, పంచా యతీ కార్యదర్శి దేవేంద్ర, తహసిల్దార్ కార్యాలయాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్వదేశానికి కువైట్ బాధితురాలు

ప్రజాశక్తి-సుండుపల్లి : కువైట్‌లో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రాజమండ్రికి చెందిన నాగమణిని భారత రాయబార కార్యాలయంలో సంజయ్ సహకారంతో మంగళవారం స్వగ్రామనికి తరలించినట్లు ఎన్‌ఆర్‌ఐ టిడిపి నాయకులు కంచన రెడ్డిశేఖర్ తెలిపారు. ఇటీవల మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, రషీదాతోకలిసి భారత రాయబార కార్యాలయాన్ని సందర్శించినట్లు తెలిపారు. నాగమణి కొంతకాలంలో తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని, ప్రస్తుతం ఆమె ఆరోగ్యం కొంత మెరుగు పడటంతో భారత రాయబార కార్యాలయ అంబాసిడర్ సంజయ్‌తో ఆమె ఆరోగ్య పరిస్థితి వివరించి స్వగ్రామానికి పంపినట్లు చెప్పారు. ప్రవాస భారతీయులకు ఎటువంటి సహాయం కావాలన్నా తాము ముందుంటామని తెలిపారు. ఈ సందర్భంగా షాజహాన్‌భాషా, సంజయ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

భారత రాయబారి సంజయ్‌తో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, రెడ్డిశేఖర్